RNI-TELTEL/2017/72695

# శుభ తెలంగాణ

20 జనవరి 2023

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :320

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## ఎంవీ యాక్ట్‌లో మార్పు సరికాదు

- విషాదం నుంచి కోలుకోవడానికి ఏడాది
- దావా పరిమితి ఆరు నెలలేనా?
- కేంద్రం చర్యను తప్పుపట్టిన హైకోర్టు

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): :ఓ వ్యక్తిని కోల్పోయిన కుటుంబం కోలుకోడానికి ఏడాది సమయం పడుతుందని, దీనిని పరిగణించకుండా కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్టం నిబంధనను సవరించడం సరికాదని రాష్ట్ర హైకోర్టు పేర్కొన్నది. రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మరణిస్తే అతని కుటుంబసభ్యులు ఏడాదిలోగా కింది కోర్టులో దావా వేసుకొనేలా ఉన్న మోటారు వాహన చట్ట నిబంధనను సవరించడాన్ని తప్పు పట్టింది.

## ఎస్జీవోస్ సమస్యపై పోరాటం చేస్తాం భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్..



- తెలంగాణలో రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలలో ఆజా సమజ్ పార్టీ (ఏ ఎస్ పి )పోటీ.
- ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రశేఖర్ ఆజాద్ రావణ్....

(హైదరాబాద్ /శుభ తెలంగాణ/జనవరి 19) భీమ్ ఆర్మీ వ్యవస్థాపకులు,ఆజాద్ సమాజ్ పార్టీ జాతీయ అధ్యక్షులు అడ్వకేట్ చంద్రశేఖర్ ఆజాద్ తెలంగాణలో ఈనెల 16న నిజామాబాద్ లో జరిగిన ఎస్జీవోస్ నిర్వహించిన సభకు ముఖ్య అతిథులుగా హాజరై వారి సమస్యపై స్పందించి త్వరలోనే ఒక పరిష్కారం వచ్చేలా ఉద్యమం చేస్తామని అన్నారు. అలాగే హైదరాబాద్ గచ్చిబౌలి లో గల హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో

వివరాలు 2లో..

## బీఆర్ఎస్‌తో దేశంలో పెనుమార్పు

- సరికొత్త పంథాలో హస్తినకు కేసీఆర్‌అడుగులు
- బీజేపీ, కాంగ్రెస్ ఏలుబడిలో అంధకారమే
- విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మం భారీ బహిరంగ సభతో బీఆర్ఎస్ దేశ రాజకీయాల్లో పెనుమార్పు తీసుకురాబోతున్నదని విద్యుత్తు శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కుడకుడలో రాజ్యసభసభ్యుడు బడుగుల లింగయ్యయాదవ్, కలెక్టర్ పాటిల్ హేమంత కేశవ్‌తో కలిసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.

వివరాలు 2లో..





## మున్నేరు కేబుల్ బ్రిడ్జికి 180 కోట్లు

- రోడ్లు, భవనాల శాఖ ఉత్తర్వులు జారీ
- సీఎం హామీ ఇచ్చిన మరుసటిరోజే అమలు
- నెరవేరనున్న ఖమ్మం ప్రజల చిరకాలవాంఛ

హైదరాబాద్(శుభతెలంగాణ): ఖ మ్మం జిల్లా ప్రజలచిరకాల వాంఛ నెరవేరనున్నది. ఖమ్మం పట్టణంలో సూర్యాపేట–అశ్వారావుపేట మార్గంలో ఉన్న మున్నేరు

వివరాలు 2లో..



## జగిత్యాల మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తాం

హైదరాబాద్(శుభతెలంగాణ): జగిత్యాల పట్టణానికి సంబంధించి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను పూర్తిస్థాయిలో సవరించి,

వివరాలు 2లో..

## మాకు ఓటు బ్యాంకు ముఖ్యం కాదు

- ఓటు బ్యాంకు రాజకీయాలకు బీజేపీ ప్రాధాన్యతను ఇవ్వదన్న ప్రధాని
- కర్ణాటకలో 150 స్థానాల్లో విజయమే తమ లక్ష్యమని వ్యాఖ్య
- యాద్గార్ జిల్లాలో పలు కార్యక్రమాలకు శంకుస్థాపన

వివరాలు 2లో..



హైదరాబాద్(శుభ తెలంగాణ): : దేశ అభివృద్దే తమకు ముఖ్యమని ప్రధాని మోదీ అన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వంలో (కేంద్రం, రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం) అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. వచ్చే 25 ఏళ్లలో దేశానికి, దేశంలోని ప్రతి పౌరుడికి అమృత కాలమని.. ఈ సమయంలోనే దేశాన్ని అభివృద్ధి చెందినభారత్ గా నిర్మించుకోవాలని అన్నారు. పరిశ్రమలను విస్తరించడం, మంచి పంటలను పండించడం వంటి కార్యక్రమాల ద్వారానే మన దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. తమ ప్రభుత్వం అధికారంలోకి

## ఇంటి వద్దకే 'కంటి వెలుగు'!



- ప్రజలు కోరినచోట నేత్రపరీక్ష శిబిరాలు.. అవసరమైతే గేటెడ్ కమ్యూనిటీల్లోనూ
- అంధత్వ రహిత తెలంగాణే సీఎం కేసీఆర్ లక్ష్యం
- 55 లక్షల మందికి ఉచితంగా అద్దాలు.. దేశానికి దిక్సూచిగా రాష్ట్ర పథకాలు
- ఢిల్లీ, పంజాబ్‌లోనూ కంటివెలుగు అమలు చేస్తామనడం గర్వంగా ఉన్నది
- కంటివెలుగు ప్రారంభోత్సవంలో వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు
- ప్రజలు కోరినచోటనేత్రపరీక్ష శిబిరాలు

వివరాలు 2లో..

## ప్రపంచానికే సుప్రీం లీడర్ మోదీ..

- ప్రపంచ భవిష్యత్తుకు రక్షకుడిగా భారతదేశం అవతరించిందన్న బీజేపీ కార్యవర్గం
- మన దేశ శక్తిని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని వ్యాఖ్య
- ప్రతిపక్షాల ఆరోపణలను నీలకంఠుడిలా మోదీ భరించారని కితాబు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ప్రధాని నరేంద్ర మోదీపై బీజేపీ జాతీయ కార్యవర్గం ప్రశంసల వర్షం కురిపించింది. దేశానికే కాదు మొత్తం ప్రపంచానికే ఆయన సుప్రీం నేత అని, అత్యంత ప్రజాదరణ కలిగిన నేత అని చెప్పుకొచ్చింది. ప్రపంచ భవిష్యత్తుకు రక్షకుడిగా.. మోదీ నాయకత్వంలోని భారతదేశం అవతరించిందని పేర్కొంటూ రాజకీయ తీర్మానాన్ని పాస్ చేసింది. జీ20, షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీవో) వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల సదస్సులకు మోదీ నాయకత్వంలోని భారతదేశం అధ్యక్షత వహిస్తోందని, దేశ చరిత్రలో కొత్త



వివరాలు 2లో..



## యాసంగి సాగు బాగు.. 39 లక్షల ఎకరాలకు చేరిక

27 లక్షలు దాటిన వరి నాట్లు

నిరుడుతో పోల్చితే 4 రెట్లు అధికం

4 లక్షల ఎకరాల్లో దాటిన మక్కజొన్న సాగు

హైదరాబాద్(శుభ తెలంగాణ): యాసంగి సాగు జోరుగా కొనసాగుతున్నది. గురువారం నాటికి రాష్ట్రంలో 39 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేసినట్టు వ్యవసాయ శాఖ వెల్లడించింది. గత యాసంగితో

వివరాలు 2లో..

## టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడంతోనే కేసీఆర్ పతనం మొదలైంది

- కేసీఆర్ దళితులను వంచించి అధికారంలోకి వచ్చాడన్న ఈటల
- దళితుడ్ని సీఎం చేస్తానన్నాడని, మాట తప్పాడని విమర్శలు
- కేసీఆర్ చాంబర్ లో ఒక్క దళిత అధికారి కూడా లేడని వెల్లడి



వివరాలు 2లో..

## గవర్నర్ వ్యవస్థనే అవహేళన చేస్తారా?



- శ్రీబీఆర్ఎస్ సర్కార్ వర్సెస్ తమిళిసై
- గత కొన్నాళ్లుగా మాటల యుద్ధం
- గవర్నర్ పదవిని కేసీఆర్ అవమానించారన్న తమిళిసై
- ఎలా అవహేళన చేస్తారంటూ ఆగ్రహం
- తనకు ప్రోటోకాల్ తెలుసని స్పష్టీకరణ

వివరాలు 2లో..

## లిక్కర్ పైసలు పంచుకునేందుకే నేతలు మీటింగ్ కొచ్చిన్రు




హైదరాబాద్(శుభ తెలంగాణ): కేసీఆర్ దగ్గరున్న లిక్కర్ స్కాం పైసల కోసమే నేతలు బీఆర్ఎస్ మీటింగ్ కు వచ్చిన్రని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆరోపించారు. మీటింగ్ పేరుతో వాళ్లు ఆ ముచ్చట్లే మాట్లాడుకున్నరని అన్నారు.

వివరాలు 2లో..

## సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం







- 12 గంటలపాటు రెస్క్యూ ఆపరేషన్
- నలుగురిని కాపాడిన అగ్నిమాపకశాఖ
- ఇద్దరు ఫైర్ సిబ్బందికి తీవ్ర అస్వస్థత
- ముగ్గురు యువకుల ఆచూకీ గల్లంతు
- ప్రమాదానికి షార్ట్‌సర్క్యూట్ కారణం!

హైదరాబాద్(శుభ తెలంగాణ): సికింద్రాబాద్‌లో కార్ డెకార్స్, స్పోర్ట్స్ మెటీరియల్ విక్రయించే దక్కన్ భవం తిలో గురువారం భారీ అగ్నిప్రమాదం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న నలుగురిని ఫైర్ సిబ్బంది రక్షించారు. మరో ముగ్గురి ఆచూకీ లభించకపోవడంతో వాళ్ల కోసం గాలిస్తున్నారు. అయితే, అగ్నికి ఆహుతయ్యారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అగ్నిమాపక సిబ్బంది 12 గంటలకుపైగా శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు. సికింద్రాబాద్‌లోని రాంగోపాల్‌పేటలో ఉన్న ఆరు అంతస్థుల భవనంలో డెక్కన్ కార్పొరేట్, డెక్కన్ నైట్ వేర్ దుకాణాలు జావీద్ సోదరులు నిర్వహిస్తున్నారు. గురువారం ఉదయం 10.30 గంటల ప్రాంతంలో సెల్లార్‌లో షార్ట్ సర్క్యూట్‌తో మంటలు అంటుకొని వేగంగా భవనంపై అంతస్థులకు వ్యాపించాయి.అధికారులు వెంటనే స్పందించి మంటలు అగ్నిమాపక యంత్రాలను అక్కడకు రప్పించారు. 22 ఫైరింజన్లు, దాదాపు 90 వాటర్ ట్యాంకర్లను మంటలు ఆర్పడానికి

వివరాలు 2లో..



## భారత్ దే గెలుపు

హైదరాబాద్(శుభ తెలంగాణ): హాకీ వరల్డ్‌కప్‌లో భారత్ తన జైత్రయాత్రను కొనసాగిస్తోంది. వేల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 4–2 తో విజయం సాధించింది. మ్యాచ్ 21 నిమిషంలో భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్, 32వ నిమిషంలో ఆకాశ్ దీప్ రెండో గోల్ చేసి జట్టును ఆధిక్యంలో నిలిపారు. ఆ తరువాత 42 ,44 నిమిషంలో వేల్స్

వివరాలు 2లో..



## బీఆర్ఎస్ పేరు చెప్పి పిచ్చి పట్టినట్లు తిరుగుతుండు

హైదరాబాద్(శుభ తెలంగాణ): ఖమ్మంలో బీఆర్ఎస్ నిర్వహించిన భారీ బహిరంగ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. లిక్కర్ స్కామ్ తో పాటు ఇతర కుంభకోణాల్లో నిందితులుగా

వివరాలు 2లో..

# ఇంటి వద్దకే 'కంటి వెలుగు'!

**అమీర్‌పేట,** : ప్రజలు కోరిన చోట కంటివెలుగు శిబిరాలు నిర్వహిస్తామని, అవసరమైతే కాలనీల్లో, గేటెడ్ కమ్యూనిటీల్లోనూ క్యాంపులు ఏర్పాటు చేస్తామని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. ప్రజల నుంచి ఎలాంటి విన్నపమూ రాకపోయినా రాష్ట్రప్రభుత్వం ప్రతి గ్రామంలో, ప్రతి వార్డులో కంటివెలుగు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నదని గుర్తుచేశారు. వీటికి అదనంగా ఏదైనా కాలనీ లేదా గేటెడ్ కమ్యూనిటీలో, కంపెనీలు, సంస్థలు తమ ప్రాంగణాల్లో కంటివెలుగు శిబిరాలు అవసరమని భావిస్తే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. నివారించగలిగిన అంధత్వాన్ని పూర్తిస్థాయిలో తొలగించడమే లక్ష్యంగా కంటివెలుగు కార్యక్రమాన్ని చేపట్టామని, అంధత్వ రహిత తెలంగాణే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. హైదరాబాద్ అమీర్‌పేటలోని వివేకానంద కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన రెండవవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, జీహెచ్‌ఎంసీ డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతాశోభన్‌రెడ్డి, కమిషనర్ లోకేశ్ కుమార్, కుటుంబ సంక్షేమ కమిషనర్ శ్వేతామహంతి, టీఎస్‌ఎంఐడీసీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో డాక్టర్ వెంకటిలతో కలిసి మంత్రి హరీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా శిబిరంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. కంటివెలుగు రెండోదశలో తెలంగాణ వ్యాప్తంగా 16,533 సెంటర్లలో 1500 బృందాలతో నేత్రపరీక్షలు ప్రారంభమయ్యాయని తెలిపారు. మారుమూల గ్రామాలు, తండాలు, కోయగూడేల్లోనూ కంటివెలుగు కార్యక్రమం ఘనంగా ప్రారంభమైందని చెప్పారు. 100 రోజులపాటు కొనసాగే ఈ కార్యక్రమంలో పసి పిల్లల నుంచి వృద్ధుల దాకా అందరికీ కంటి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. శిబిరానికి వచ్చిన చివరి వ్యక్తికీ కంటిపరీక్షలు నిర్వహించే వరకు కార్యక్రమం కొనసాగుతుందని వివరించారు. అవసరమైన మందులు, కంటిఅద్దాలు ఇస్తారని, శస్త్రచికిత్సలు కూడా ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ విడత కంటివెలుగు కార్యక్రమంలో 55 లక్షల మందికి కంటి అద్దాలను అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని వెల్లడించారు. వీటిలో 30 లక్షల మందికి రీడింగ్ గ్లాసెస్‌ను కంటి పరీక్షలు నిర్వహించిన వెంటనే అక్కడికక్కడే అందజేయడం జరుగుతుందని, మిగిలిన 25 లక్షలు ప్రిస్క్రైబ్డ్ గ్లాసెస్ అని తెలిపారు. కంటిచూపు అవసరాల మేరకు వాటిని ప్రభుత్వమే ప్రత్యేకంగా తయారు చేయించి ఆశావర్కర్ల ద్వారా ఇంటి వద్దే అందజేస్తామని చెప్పారు. తెలంగాణ ప్రభుత్వం మహోన్నత లక్ష్యంతో చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమానికి రాజకీయాలకు అతీతంగా అందరూ కలిసి రావాలని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

**కంటి వెలుగు డే 1**

అందరికీ కంటి పరీక్షలు చేయిస్తున్నచూపు కనబడనోల్లందరికి కంటి పరీక్షలు చేస్తున్నారు. పోయిన ఏడాది నుంచి కంటి పరీక్ష చేయించుకుందామని అనుకుంటున్న. ప్రవేటుకు పోతే పరీక్షలు, మందులని వెయ్యి నుంచి రెండు వేల వరకు గుంజుతారు. కేసీఆర్ ప్రభుత్వం ఊర్లల్లకు డాక్టర్లను పంపి, కంటి పరీక్షలు చేసి మందులు, కండ్లద్దాలు ఉచితంగా ఇస్తున్నది.

**1వ రోజు శిబిరాల సంఖ్య 1500**
**చేసిన పరీక్షలు 1,60,471**
**ఇచ్చిన రీడింగ్ గ్లాసెస్ 37,046**
**ప్రిస్కిప్షన్ గ్లాసెస్‌కు రెఫర్ 33,210**

**దేశానికి దిక్సూచిగా తెలంగాణ పథకాలు**

కంటివెలుగు లాంటి కార్యక్రమాలను తమ రాష్ట్రాల్లోనూ ప్రారంభిస్తామని ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు చెప్పడం తెలంగాణ ప్రజలకు గర్వకారణమని మంత్రి హరీశ్‌రావు అన్నారు. తెలంగాణను చూసి తాము ఎంతో నేర్చుకుంటున్నామని ఖమ్మంలో బుధవారం కంటివెలుగు ప్రారంభోత్సవంలో పాల్గొన్న కేజ్రీవాల్, భగవంత్ మాన్ చెప్పటం సంతోషం కలిగించిందని చెప్పారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ సర్కార్ చేపడుతున్న పథకాలు దేశానికి దిక్సూచిగా మారాయని పేర్కొన్నారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కల్యాణలక్ష్మి, ప్రతి జిల్లాకు ప్రభుత్వ వైద్యకళాశాల, కంటివెలుగు, రైతుబంధు, రైతుబీమా, కేసీఆర్ కిట్ వంటి కార్యక్రమాలు తెలంగాణలో అమలవుతున్న తీరుచూసి, తమ తమ రాష్ట్రాల్లో వాటిని అమలు చేసేందుకు ముఖ్యమంత్రులు ఆలోచించడం కేసీఆర్ పాలనాదక్షతకు నిదర్శనమని తెలిపారు.

**'మేడ్ ఇన్ తెలంగాణ' కంటి అద్దాలు**

కంటివెలుగులో పంపిణీ చేస్తున్న కండ్ల అద్దాలు తెలంగాణలో తయారైనవేనని మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. గతంలో చైనా నుంచి దిగుమతి చేసుకోవాల్సి వచ్చేదని, కానీ తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలతో స్థానికంగానే కండ్లజోళ్ల తయారీ సాధ్యమైందని చెప్పారు. సంగారెడ్డిలోని ఓ పరిశ్రమ ద్వారా ఇప్పటికే 20 లక్షల కంటి అద్దాలను తయారు చేసి రాష్ట్రవ్యాప్తంగా నేత్ర పరీక్షా శిబిరాలకు పంపించామని తెలిపారు.

**గతంలో ఎవరూ కేసీఆర్‌లా ఆలోచించలేదు: మంత్రి తలసాని**

రాష్ట్రంలో ఎవరికీ కంటిచూపు సమస్యలు లేకుండా చేయాలన్న సీఎం కేసీఆర్ ఆలోచన ఎంతో గొప్పదని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ పేర్కొన్నారు. స్వాతంత్రం సిద్ధించిన తరువాత ఏ ముఖ్యమంత్రీ ఇంతటి మహోన్నత కార్యక్రమానికి రూపకల్పన చేయలేకపోయారన్నారు. పేదలను దృష్టిలో పెట్టుకుని సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కేతినేని సరళ, మహేశ్వరి, మాజీ కార్పొరేటర్ ఎన్ శేషుకుమారి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఎంవీ యాక్ట్‌లో మార్పు సరికాదు

- మొదటి పేజి తరువాయి

వ్యక్తిని కోల్పోయిన కుటుంబం కోలుకోడానికి కనీసం ఏడాది సమయం పడుతుందని, కానీ ఆరు నెలల్లోగానే దావా వేయాలంటూ నిబంధనను సవరించడం సరికాదని అభిప్రాయపడింది. ఈ వ్యవహారంపై సమగ్ర వివరాలను అందించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ టీ తుకారాంజీతో కూడిన ధర్మాసనం గురువారం కేంద్ర న్యాయ శాఖ ముఖ్యకార్యదర్శి, నిజామాబాద్ మోటార్ యాక్సిడెంట్ క్లెయిమ్స్ ట్రిబ్యునల్ చైర్మన్‌లకు నోటీసులు జారీచేసింది. నిజామాబాద్ జిల్లా మక్లూర్ మండలం అమ్రాద్ గ్రామానికి చెందిన అయిటి నవనీత వేసిన పిటిషన్‌ను స్వీకరించేందుకు స్థానిక కోర్టు నిరాకరించింది. రోడ్డు ప్రమాదం జరిగి ఆరు నెలలు దాటినందున నిబంధనల ప్రకారం పిటిషన్‌పై విచారణ చేపట్టడం కుదరదని తెలిపింది. దీంతో నవనీత, మరొకరు హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం మోటారు వాహన చట్ట నిబంధనను సవరించడాన్ని సవాల్ చేస్తూ పిటిషన్ దాఖలు చేశారు. వారి తరఫు న్యాయవాది కురిటి భాసర్‌రావు వాదనలు వినిపిస్తూ, రోడ్డు ప్రమాదంలో ఆప్తులను కోల్పోయిన కుటుంబం కోలుకొని కేసు వేసేందుకు ఏడాది సమయమే తకువని, దీనిని ఆరు నెలలకు కుదించడాన్ని రద్దు చేయాలని కోరారు. కింది కోర్టు తమ పిటిషన్ స్వీకరించేలా ఉత్తర్వులు ఇవ్వాలని కోరారు. కౌంటర్ దాఖలు చేస్తామని కేంద్రం తరఫున డిప్యూటీ సొలిసిటర్ జనరల్ గాడి ప్రవీణ్ కుమార్ చెప్పారు. వాదనల తర్వాత హైకోర్టు, తదుపరి విచారణను ఫిబ్రవరి రెండుకు వాయిదా వేసింది.

## యాసంగి సాగు బాగు.. 39 లక్షల ఎకరాలకు చేరిక

- మొదటి పేజి తరువాయి

పోల్చితే 100 శాతం సాగు విస్తీర్ణం పెరగడం గమనార్హం. నిరుడు ఇదే సమయానికి 18 లక్షల ఎకరాల్లోనే వివిధ పంటలు సాగయ్యాయి. ఈ సీజన్‌లో వరి సాగుపై అధిక శ్రద్ధ పెట్టారు. ఇప్పటికే 27 లక్షల ఎకరాల్లో వరినాట్లు పడ్డాయి. నిరుడు ఈ సమయానికి 7 లక్షల ఎకరాల్లోనే వరి సాగైంది. అంటే, గతంతో పోల్చితే వరి సాగు నాలుగు రెట్లు పెరిగింది. మరో నెల వరకు వరి సాగు మరింత పెరిగే అవకాశం ఉన్నదని అధికారులు అంచనా వేస్తున్నారు. నిరుడు 2.23 లక్షల ఎకరాల్లో మక్కజొన్న సాగు కాగా, ఇప్పటికే 4 లక్షల ఎకరాలు దాటింది. శనగ పంట 3.35 లక్షల ఎకరాల్లో, వేరుశనగ 2.13 లక్షల ఎకరాల్లో సాగయ్యాయి.

## టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడంతోనే కేసీఆర్ పతనం మొదలైంది

**హైదరాబాద్** : బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సీఎం కేసీఆర్ పై ధ్వజమెత్తారు. దళితులను వంచించి అధికారంలోకి వచ్చిన చరిత్ర కేసీఆర్ దని విమర్శిం చారు. దళితుడ్ని ముఖ్యమంత్రిని చేస్తానన్నాడని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానన్నాడని, కానీ అవన్నీ వట్టిమాటలుగానే మిగిలిపోయాయని అన్నారు. కేసీఆర్ చాంబర్ లో ఒక్క దళిత అధికారి కూడా లేరని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకే దళితబంధు ఇస్తున్నారని ఈటల ఆరోపించారు. టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ గా మార్చడంతోనే కేసీఆర్ పతనం మొదలైందని అన్నారు. సామాన్యులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్ర జరుగుతోందని పేర్కొన్నారు. రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటానన్న కేసీఆర్, అధికారంలోకి వచ్చాక అణచివేస్తున్నారని ఈటల మండిపడ్డారు.

## బీఆర్ఎస్ పేరు చెప్పి పిచ్చి పట్టినట్లు తిరుగుతుండు

- మొదటి పేజి తరువాయి

ఉన్న వారంతా స్టేజి మీద ఉన్నారని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఉచిత కరెంట్ ఇస్తామంటున్న కేసీఆర్ ముందు ఏసీడీ చార్జీల మీద రాష్ట్ర ప్రజలకు సీఎం క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి నియోజకవర్గంలో 100 మందికి దళితబంధు ఇచ్చామని కేసీఆర్ చెబుతున్నారని ఆ లెక్కన చూస్తే రాష్ట్రంలో కేవలం 10 వేల మంది మాత్రమే పథకం ద్వారా లబ్ది పొందారన్న విషయం స్పష్టమవుతోందని అర్వింద్ అన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది దళితులున్నారని గతంలో చెప్పిన కేసీఆర్.. బీఆర్ఎస్ పేరుతో దేశమంతా పిచ్చిపట్టినట్లు తిరుగుతున్నాడని సటైర్ వేశారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ఖాళీ అవుతుందని, బీజేపీ అధికారం చేపడుతుందని అర్వింద్ ధీమా వ్యక్తం చేశారు.

## సికింద్రాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

- మొదటి పేజి తరువాయి

ఉపయోగించారు. భవనం మొదటి నాలుగు అంతస్థులను స్పోర్ట్స్ మెటీరియల్ గోడౌన్‌గా వాడుతున్నారు. ఐదు, ఆరు అంతస్థుల్లో ఇంటీరియర్ డెకరేషన్, సివిల్ పనులు జరుగుతున్నాయి. నాలుగో అంతస్థు వరకు భారీ ఎత్తున బట్టలు, సీట్ల కవర్లకు సంబంధించిన ముడి సరుకు నిల్వ ఉన్నది. రంగులు, బట్టలు, రెక్సిన్, సింథటిక్, కెమికల్, ప్లాస్టిక్ మంటలను వ్యాప్తిచేసే స్వభావమున్న వస్తువులు భారీఎత్తున నిల్వ ఉండటంతో మంటలు త్వరగా చెలరేగాయి. భవనం చుట్టుపక్కల కూడా మంటలు వ్యాపించడం, దట్టమైన పొగలు అలుముకోవడంతోపాటు భవనం దెబ్బతిని బీటలు వారింది. భవనం పరిసరాల్లో ఉన్న వారిని అధికారులు ఖాళీ చేయించారు. భవనం ఐదో అంతస్థులో ఉన్న నలుగురిని అగ్నిమాపకశాఖ అధికారులు సురక్షితంగా కాపాడారు. ఈ రెస్క్యూ అపరేషన్‌లో ఫైర్ అధికారి ధనుంజయ్‌రెడ్డి, డ్రైవర్ నర్సింగ్‌రావు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో దవాఖానకు తరలించారు. ఘటన స్థలాన్ని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ సందర్శించి పరిస్థితిని సమీక్షించారు. అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి రెస్క్యూ ఆపరేషన్‌ను దగ్గరుండి పర్యవేక్షించారు. పోలీస్, డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ, రెవెన్యూ, వాటర్ వర్క్స్ శాఖల సమన్వయంతో 90 మంది సిబ్బంది మంటలు అర్పివేసినట్టు రీజినల్ ఫైర్ ఆఫీసర్ పాపయ్య తెలిపారు.

## గవర్నర్ వ్యవస్థనే అవహేళన చేస్తారా?

గత కొన్నాళ్లుగా తెలంగాణ గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్, బీఆర్ఎస్ ప్రభుత్వం మధ్య మాటల యుద్ధం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో, ఖమ్మం బీఆర్ఎస్ సభలో సీఎం కేసీఆర్ చేసిన వ్యాఖ్యల పట్ల గవర్నర్ తమిళిసై అభ్యంతరం వ్యక్తం చేశారు. గవర్నర్ పదవిని సీఎం కేసీఆర్ అవమానించారని తమిళిసై ఆగ్రహం వెలిబుచ్చారు. రాజ్యాంగబద్ధమైన గవర్నర్ వ్యవస్థను కేసీఆర్ ఎలా అవహేళన చేస్తారని ప్రశ్నించారు. తాను 25 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నానని, తనకు ప్రోటోకాల్ తెలుసని తమిళిసై అన్నారు. ప్రోటోకాల్ పై కేసీఆర్ స్పందించాకే రాష్ట్ర ప్రభుత్వ ప్రశ్నలకు సమాధానం చెబుతానని స్పష్టం చేశారు. రిపబ్లిక్ డే అంశంపై తనకు సమాచారం లేదని ఆమె తెలిపారు. ఖమ్మం సభలో కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపాయి. బీజేపీకి గట్టిగానే తగిలాయి. కిషన్ రెడ్డి లాంటి కేంద్రమంత్రులు స్పందించారు. బండి సంజయ్ కౌంటర్ ఇచ్చాడు. అయితే అనూహ్యంగా తెలంగాణ గవర్నర్ తమిళిసై నుంచి కౌంటర్ రావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గవర్నర్ ను పూర్తిగా అవమానించారని తమిళిసై అభిప్రాయపడ్డారు. పరీక్షల సమయంలో ఎదురయ్యే భయాన్ని జయించేందేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోడీ 'ఎగ్జామ్ వారియర్స్' పేరుతో పుస్తకం రాశారు. రాజ్ భవన్ లో ఆమె దీన్ని ఆవిష్కరించి మాట్లాడారు.కేసీఆర్ పై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రులుగా ఉండి గవర్నర్ ను ఎలా అవమానిస్తారని తమిళి సై ప్రశ్నించారు.ప్రోటోకాల్ కు సంబంధించి తాను పలు మార్లు మాట్లాడినప్పటికీ సీఎం కేసీఆర్ స్పందించలేదన్నారు. కేసీఆర్ స్పందించిన తర్వాతే రాష్ట్ర ప్రభుత్వం అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం చెబుతానన్నారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవానికి సంబంధించి తమకు ఎటువంటి సమాచారం లేదని గవర్నర్ వెల్లడించారు. సీఎం కేసీఆర్ తో పాటు ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ పంజాబ్ సీఎం భగవంత్ సింగ్ మాన్ కేరళ సీఎం పనరయి విజయ్ సీబీఐ నేత డి. రాజా మాజీ యూపీ సీఎం అఖిలేష్ యాదవ్ తదితరులు హాజరు కావడంతో గులాబీ శ్రేణుల్లో జోష్ పెరిగింది. కేరళ సీఎం పినరయి విజయ్ తన సంపూర్ణ మద్దతును కేసీఆర్ కు తెలియజేశారు.

## ఎస్జీవోస్ సమస్యపై పోరాటం చేస్తాం భీమ్ ఆర్మీ చీఫ్ చంద్రశేఖర్ ఆజాద్ రావణ్..

రోహిత్ వేముల వర్ధంతి సభకు హాజరవుతున్న క్రమంలో వారికి శంషాబాద్ లో ఆదిత్యం ఇవ్వడం జరిగింది. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మీడియా అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ తెలంగాణలో రాబోయే అసెంబ్లీ అండ్ పార్లమెంట్ ఎన్నికలలో ఆజా సమజ్ పార్టీ (ఏ ఎస్ పి)పోటీ చేస్తుందని సమాధానం ఇచ్చారు అతి తొందరలో ఎక్కడ తెలంగాణలో ఆజాద్ సమాజ్ పార్టీ (ఏ ఎస్ పి )లాంచ్ అవుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తోపాటు భీమ్ ఆర్మీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మనం మహేందర్ మరియు భీమ్ ఆర్మీ నాయకులు పాల్గొన్నారు.

## ప్రపంచానికే సుప్రీం లీడర్ మోదీ..

- మొదటి పేజి తరువాయి

అధ్యాయాలు లిఖిస్తోందని కొనియాడింది. మన దేశ బలం, సామర్థ్యాల గురించి మొత్తం ప్రపంచం తెలుసుకుందని, కరోనా సంక్షోభం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి సందర్భాల్లో ఇండియా సామర్థ్యం ఏంటో బయటపడిందని పేర్కొంది. పర్యావరణం, ప్రకృతి, మానవత్వాన్ని కాపాడే విషయంలో ప్రపంచానికి భారతదేశం నాయకత్వం వహిస్తుందని చెప్పుకొచ్చింది. "దేశానికే కాదు ప్రపంచానికే సుప్రీం, అత్యంత ప్రజాదరణ కలిగిన నేత ప్రధాని మోదీని బీజేపీ జాతీయ కార్యవర్గం అభినందిస్తోంది" అని తీర్మానంలో బీజేపీ పేర్కొంది. సోమ, మంగళవారాల్లో జరిగిన బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాల్లో ఆమోదించిన రాజకీయ తీర్మానాన్ని బుధవారం విడుదల చేసింది. ఒకే ఏడాదిలో జీ20, ఎస్ సీవో, ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి వంటి ప్రతిష్ఠాత్మక సంస్థల సదస్సులకు అధ్యక్షత వహించడం.. మన దేశ శక్తిని ప్రపంచ దేశాలు గుర్తిస్తున్నాయని చెప్పేందుకు నిదర్శనమని వివరించింది.ద"నిరాధార ఆరోపణలు ఎక్కువ కాలం నిలబడవు.. గుజరాత్ అల్లర్ల కేసులో 20 ఏళ్లపాటు మోదీని అప్రతిష్టపాలు చేసేందుకు ప్రతిపక్షం ప్రయత్నించింది. కానీ ఈ అవమానాలను ప్రధాని మోదీ.. 'నీలకంఠుడి'లా భరించారు. దేశ అభివృద్ధి కోసం పాటుపడ్డారు. అల్లర్ల కేసులో మోదీకి సుప్రీంకోర్టు కోర్టు క్లీన్ చిట్ ఇచ్చి ప్రతిపక్షాల తప్పుడు ప్రచారానికి ముగింపు పలికింది" అని బీజేపీ పేర్కొంది.

## మాకు ఓటు బ్యాంకు ముఖ్యం కాదు

- మొదటి పేజి తరువాయి

వచ్చేటప్పటికి దేశంలో కేవలం 3 కోట్ల ఇళ్లకు మాత్రమే కుళాయి ద్వారా నీళ్లు వచ్చేవని... ఇప్పుడు 11 కోట్ల ఇళ్లకు అందుతున్నాయిని తెలిపారు. కర్ణాటక అసెంబ్లీకి ఈ ఏడాది మే నెల లోపల ఎన్నికలు వస్తాయని చెప్పారు. కర్ణాటకలో 224 అసెంబ్లీ స్థానాలు ఉండగా... 150 చోట్ల విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. బీజేపికి ఓటు బ్యాంకు రాజకీయాలు ముఖ్యం కాదని... ఇలాంటి రాజకీయాలకు బీజేపీ ప్రాధాన్యతను ఇవ్వదని చెప్పారు. కర్ణాటక యాద్గిర్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై వ్యాఖ్యలు చేశారు.

## భారత్ దే గెలుపు

- మొదటి పేజి తరువాయి

వరుసగా రెండు గోల్స్ కొట్టింది. అనంతరం 59వ నిమిషంలో హర్మన్ ప్రీత్, ఆకాశ్ దీప్ పెనాల్టీ గోల్ కొట్టి భారత్‌కు 4-2 తో విజయాన్ని అందించారు. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఆకాశ్ దీప్ నిలిచాడు. ప్రస్తుతం గ్రూప్‌లో ఇంగ్లండ్ అగ్రస్థానంలో ఉండగా భారత్ రెండో స్థానంలో నిలిచింది. ఇంగ్లండ్‌తో సమానంగా భారత్ ఏడు పాయింట్లను కలిగి ఉన్నప్పటికి గోల్స్ పరంగా భారత్ వెనుకబడి ఉంది. ఇక ఆదివారం కళింగ స్టేడియంలో జరిగే క్రాస్ ఓవర్ మ్యాచ్?లో భారత్ న్యూజిలాండ్‌తో తలపడనుంది. క్వార్టర్‌ఫైనల్‌కు అర్హత సాధించేందుకు భారత్ ఈ మ్యాచ్ ఆడనుంది.

## బీఆర్ఎస్‌తో దేశంలో పెనుమార్పు

- మొదటి పేజి తరువాయి

అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు సరికొత్త పంథాలో హస్తినకు అడుగులు వేస్తున్నారని తెలిపారు. ఆ అడుగులు 2024లో సరికొత్త శకానికి శ్రీకారం చుట్టబోతున్నట్టు స్పష్టం చేశారు. కాంగ్రెస్, బీజేపీల ఏలుబడిలో దేశం అంధకారంలోకి వెళ్లిందని విమర్శించారు. ఇలాంటి గడ్డు పరిస్థితుల నుంచి దేశాన్ని బయట పడేసేందుకు బీఆర్ఎస్ ఆవిర్భవించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలతో సీఎం కేసీఆర్‌కు, బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారని, అది ఖమ్మం సభ సక్సెస్‌తో నిరూపితమైందని చెప్పారు. దేశంలో అలుముకున్న చీకట్లను తొలగించాలనేదే ముఖ్యమంత్రి కేసీఆర్ సంకల్పమని అన్నారు. ఇప్పటికీ దేశంలో 35 శాతానికి పైగా ప్రజలు ఆకలితో అలమటిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. అలాంటి పరిస్థితులను అధిగమించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్‌కు భారత దేశ ప్రజల ఆశీర్వాదాలు ఉంటాయని తెలిపారు.

## మున్నేరు కేబుల్ బ్రిడ్జికి 180 కోట్లు

- మొదటి పేజి తరువాయి

వాగుపై ట్రాఫిక్ సమస్యలకు త్వరలోనే చెక్ పడనున్నది. బీఆర్ఎస్ ఆవిర్భావ తొలి భారీ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చిన మరుసటిరోజే నిధులు విడుదలయ్యాయి. మున్నేరు వాగుపై అత్యాధునిక పద్ధతిలో కేబుల్ బ్రిడ్జి నిర్మాణానికి రూ.180 కోట్లు మంజూరు చేస్తూ రోడ్లు, భవనాల శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. 420 మీటర్ల పొడవున నిర్మించనున్న ఈ కేబుల్ వంతెన 300 మీటర్లు కేబుల్‌పై నిలువనుండగా, మిగిలిన 120 మీటర్లు ఆర్‌సీసీతో నిర్మించనున్నారు.

**దుర్గంచెరువు తరహాలో కేబుల్ బ్రిడ్జి**

ఖమ్మంలోని నయాబజార్ వద్ద మున్నేరు వాగుపై దశాబ్దాల క్రితం నిర్మించిన అతి తక్కువ వెడల్పుగల వంతెనే రాకపోకలకు ఆధారంగా ఉన్నది. వరంగల్ వైపునుంచి ఖమ్మం పట్టణానికి వచ్చే వాహనాలు కూడా ఈ వంతెన గుండానే ప్రయాణించాల్సి వస్తున్నది. కేవలం 20 అడుగుల వెడల్పు ఉండే ఈ వంతెన ప్రస్తుత ట్రాఫిక్‌కు ఏమాత్రం సరిపోవడంలేదు. ఖమ్మం పట్టణం భారీగా విస్తరించడం, సూర్యాపేట-అశ్వారావుపేట మార్గంలో వాహనాల రద్దీ పెరగడంతో ఈ వంతెనపై నిత్యం ట్రాఫిక్ జామ్ అవుతున్నది. తరచూ ప్రమాదాలు చోటుచేసుకొంటున్నాయి. మున్నేరు వాగుపై వంతెన నిర్మించాలని సీఎం కేసీఆర్‌కు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ ఇటీవల విజ్ఞప్తిచేశారు. ఈ నేపథ్యంలో వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తామని ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగ సభలో సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. హైదరాబాద్‌లోని దుర్గం చెరువుపై నిర్మించిన తరహాలోనే ఖమ్మం మున్నేరు వాగుపై రూ.180 కోట్ల వ్యయంతో కేబుల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. త్వరలోనే వంతెన నిర్మాణానికి అవసరమైన డిజైన్లు రూపొందించి, టెండర్ల ప్రక్రియ చేపట్టనున్నట్టు అధికారులు తెలిపారు.

## జగిత్యాల మాస్టర్ ప్లాన్‌ను సవరిస్తాం

- మొదటి పేజి తరువాయి

రైతులకు, ప్రజలకు నష్టం జరగకుండా చూస్తామని సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే సంజయ్‌కుమార్ హామీ ఇచ్చారు. జగిత్యాల మాస్టర్ ప్లాన్ డ్రాఫ్ట్ విషయంలో కొద్దిరోజులుగా జగిత్యాల పట్టణ శివారులోని రైతులు ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న నేపథ్యంలో గురువారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ భూముల్లో ఇండస్ట్రియల్, రిక్రియేషన్, పబ్లిక్, సెమీ పబ్లిక్ జోన్లుగా డ్రాఫ్ట్‌లో చూపెట్టడంతో ఆయా గ్రామాల రైతులు, భూ యజమానులు ఆందోళనకు గురయ్యారని వారు పేర్కొన్నారు. డ్రాఫ్ట్‌లో దొర్లిన తప్పులను సవరిస్తామని వెల్లడించారు.

## లిక్కర్ పైసలు పంచుకునేందుకే నేతలు మీటింగ్ కొచ్చిన్రు

- మొదటి పేజి తరువాయి

ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా పైసల కోసమే బీఆర్ఎస్ సభకు వచ్చిండని బండి ఆరోపించారు. ఖమ్మం సభకు వచ్చిన నలుగురు నేతలు నాలుగు స్కాంలలో నిందితులుగా ఉన్నారని అన్నారు. బీఆర్ఎస్ సభకు వచ్చిన ఒక్క నేత కూడా ఆ పార్టీ గురించి మాట్లాడలేదని సటైర్ వేశారు. కేంద్రంలో వచ్చేది ఆప్ సర్కారేనని కేజ్రీవాల్ సభలో ప్రకటించారని, అలాంటప్పుడు కేసీఆర్ పెట్టిన బీఆర్ఎస్ కేంద్రంలో అధికారం ఎలా చేపడుతుందని ప్రశ్నించారు. కేసీఆర్ గురించి తెలిసే కర్ణాటక మాజీ సీఎం కుమారస్వామి, బీహార్ సీఎం నితీష్ కుమార్ సభకు హాజరుకాలేదని బండి సంజయ్ చెప్పారు. జనం ఇండియా-న్యూజిలాండ్ మ్యాచ్ తప్ప.. బీఆర్ఎస్ సభను పట్టించుకోలేదని అన్నారు.

**డిస్కంలకు బకాయిలు చెల్లించు..**

తెలంగాణలో కరెంట్ ఎప్పుడు వస్తుందో, ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొందని బండి సంజయ్ అన్నారు. పొలం దగ్గర ఫ్రీ కరెంట్ పేరు చెప్పి.. ఇంటి మీటర్లకు ఎక్కువ ఛార్జీలు వసూలు చేస్తున్నారని మండిపడ్డారు. ఫ్రీ కరెంట్ ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్న కేసీఆర్.. ముందు డిస్కంలకు బకాయిలు చెల్లించాలని సూచించారు. మహిళా రిజర్వేషన్లను వ్యతిరేకించిన సమాజ్ వాదీ పార్టీతో కేసీఆర్ జతకట్టడాన్ని బండి సంజయ్ తప్పుబట్టారు. దళితులను వంచించిన కేసీఆర్ కు వాళ్ల గురించి మాట్లాడే హక్కు లేదన్నారు. అసలు దళితులకు కేసీఆర్ ఏం చేశాడో చెప్పాలని డిమాండ్ చేశారు.

# సీఎం కెసిఆర్ పై తనుగుల జితేందర్ రావు ఫైర్.....

## పిల్లల పై కేసులు ఏంటని మీడియా ముఖంగా ప్రశ్నించిన తనుగుల...



**హైదరాబాద్/శుభ తెలంగాణ/జనవరి19)**బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ తనయుడు బండి సాయి భగీరథపై వివాదం మరింత ఎందుకు రాజకీయం చేస్తున్నారు.అని టీ ఏ జే ఎఫ్ అధ్యక్షులు,తనుగుల జితేందర్ రావు సీఎం కెసిఆర్ ని మీడియా ముఖంగా ప్రశ్నించారు.దీనిపై తనుగుల జితేందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.పిల్లలపై కేసులు ఏంటని ప్రశ్నించారు.బాధితుడే (దెబ్బలు తిన్న శ్రీరాం అనే విద్యార్థి) తాను తప్పు చేశాను అందుకే కొట్టాడని,
చెప్పాడని మరి అలాంటి సమయంలో కేసు ఎందుకు పెట్టారని నిలదీశారు.దమ్ముంటే సంజయ్ తో రాజకీయం చేయాలని కానీ.పిల్లల్ని అడ్డం పెట్టుకుని రాజకీయం ఏంటి? అని మండిపడ్డారు.సంజయ్ తో రాజకీయం చేయడం చేతగాక,తట్టుకోలేక ఆయన కొడుకును లాగుతావా? నీ మనువడి విషయంలో తప్పుడు వ్యాఖ్యలు చేస్తే సంజయ్ ఖండించారని
తనుగుల గుర్తు చేశారు.చిన్న పిల్లలను రాజకీయాల్లోకి లాగొద్దనే సోయి కూడా లేదా? సంజయ్ కొడుకు విషయంలో ఎప్పుడో జరిగిన దానిని ఇప్పుడు తెరపైకి తీసుకొచ్చి కేసు పెట్టిస్తవా? అని ప్రశ్నించారు.నిజాం మనవడి అంత్యక్రియలు,యాదాద్రి ఆదాయంపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను పక్కదారి పట్టించేందుకే ఈ అంశాన్ని తెరపైకి తెచ్చారని తనుగుల ఆరోపించారు.నిన్న వెలుగులోకి వచ్చిన వీడియోపై వివాదం కొనసాగుతుండగా మరో వీడియో బయటకు రావడంతో రాజకీయ కుట్రలో భాగం అని అన్నారు.వరుస వివాదాల కారణంగా బండి సంజయ్ కుమారుడిని మహేంద్ర యూనివర్సిటీ సస్పెండ్ చేసింది.విద్యార్థుల భవిష్యత్తు తో చెలగాటం ఆడుతున్నారు అని మండి పడ్డారు.

# జనవరి 21 న యాదవ మహిళా న్యాయవాదుల, అధికారుల రాష్ట్ర సదస్సు.....

## యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చలకాని వెంకట్ యాదవ్....

**(హైదరాబాద్/శుభ తెలంగాణ/జనవరి19)**ఈ నెల జనవరి 21 న హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే యాదవ మహిళా న్యాయవాదుల,అధికారుల రాష్ట్ర సదస్సు జయప్రదం చేయాలని యాదవ విద్యావంతుల వేదిక రాష్ట్ర కన్వీనర్ చలకాని వెంకట్ యాదవ్ కోరారు.రాష్ట్రాభివృద్ధిలో యాదవ విద్యావంతులకు తగిన ప్రాతినిధ్యం, యాదవులకు, మహిళలకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఒక ప్రకటనలో ప్రభుత్వాన్నీ విన్నవించారు.యాదవుల్లో పట్టణ ప్రాంతాలవారు మినహా ఎక్కువ మంది గొర్రెలు కాస్తున్నారు.వీరే కాకుండా ఉన్ని తీయడం,గొంగళ్ళు నేయడం,ఒగ్గు కథలు చెప్పడం, మాంసం ఉత్పత్తి ఇలా ఈ వృత్తి చుట్టూ ఒక వ్యవస్థ ఏర్పడి ఉన్నది. దీనికి తోడు కార్పోరేట్ స్టైల్ షీప్ ఫాంస్ కూడా ఏర్పాటైతున్నాయి. కాబట్టి ఆ పనుల్లో విద్యా,వృత్తి నైపుణ్యాలు ద్విగుణీకృతం చేసేందుకు,అభివృద్ధికి బాటలు వేసేందుకు యాదవ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.షీప్ ఫాంస్ ఏర్పాటుకు యాదవులకు నిధులిచ్చి ప్రోత్సహించాలి. గొర్లకాస్తూ సంచార జాతులుగా,వృత్తినే అంటిపెట్టుకుని జీవిస్తున్న యాదవులకు,ఉపకులాలకు ఎస్.ఎన్.టి రిజర్వేషన్లివ్వాలి.అలాగే వెటర్నరీ పోస్టుల నియామకాల్లో యాదవ జాతులకు ప్రత్యేక రిజర్వేషన్లివ్వాలి.ఇలాంటి విషయాలన్నింటి పై చర్చించే ఈ రాష్ట్ర సదస్సులో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్,ఉదయలక్ష్మి యాదవ్ ఐఏఎస్, రాష్ట్రపతి భవన్ బొల్లారం ఎస్టేట్ ఆఫీసర్ రజినీ ప్రియ యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్, జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.లక్ష్మణ్ యాదవ్,తెలంగాణ రాష్ట్ర లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి జక్కుల లక్ష్మణ్,మహిళా అధ్యక్షులు రాగం సుజాత యాదవ్ తదితరులు పాల్గొనే ఈ సభను జయప్రదం చేయాలని కోరారు.




# పేదల బతుకులు మారాలంటే బహుజన రాజ్యం రావాలి....



**(జహీరాబాద్/శుభ తెలంగాణ/జనవరి19)**సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధిలోని న్యాల్కల్ మండలం టేకూర్ గ్రామంలో బుధవారం సాయంత్రం న్యాల్కల్ అధ్యక్షులు సంగ్రామ్ ఆధ్వర్యంలో బీఎస్పీ జెండా ఆవిష్కరణ సభ పురస్కరించుకొని,ముంగి చౌరస్తా నుండి బైకు ర్యాలీతో టేకూర్ వరకు వెళ్ళారు.అనంతరం గ్రామంలో జెండా ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే,ఛత్రపతి సాహు మహారాజ్,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గార్ల సిద్ధాంతాల ద్వారానే బహుజన రాజ్యాధికారం సిద్ధిస్తుందని మాన్యవార్ కాన్సిరాం మాటలు గుర్తు చేశారు,కనుక ప్రతి ఒక్కరూ గ్రామస్థాయిలో బహుజన్ సమాజ్ పార్టీని పటిష్టంగా బలోపేతం చేసి రాబోయే ఎన్నికలలో ఏనుగు గుర్తుకు ఓటు వేయాలని సూచించారు.తద్వారా తెలంగాణ రాష్ట్రంలో బహుజన రాజ్యం తొందర్లోనే వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు.బహుజన రాజ్యం ద్వారానే పేదల బతుకులు మారుతాయి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథి ఈశ్వర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అతిథులు డాక్టర్ వెంకట్ చౌహాన్ రాష్ట్ర అధికార ప్రతినిధి, విజయ ఆర్య క్షత్రియ రాష్ట్ర కార్యదర్శి,ధర్మేందర్ రాష్ట్ర కార్యదర్శి,సిద్ధు రావణ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,జిల్లా ఇన్చార్జ్ బాబురావు,జగదీష్, జిల్లా అధ్యక్షులు నటరాజ్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రేమ్ కుమార్,ఇన్చార్జ్ శశి రావణ్,నియోజకవర్గ అధ్యక్షులు అలెగ్జాండర్,న్యాల్కల్ మండల అధ్యక్షులు సంగ్రామ్,టేకూర్ గ్రామ అధ్యక్షులు శ్రీకాంత్ తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

# కమలానగర్ లో కంటి వెలుగు ప్రారంభం...

**(కాప్రా/శుభ తెలంగాణ/జనవరి 19)**తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొవాలని ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి కోరారు. గురువారం కాప్రా సర్కిల్ ఏఎస్ రావునగర్ డివిజన్ లోని కమలానగర్, భవాని నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనాలలో స్థానిక కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డితో కలసి కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కుషాయిగూడ పి హెచ్ సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమాదేవి, డిప్యూటీ కమిషనర్ శంకర్, సర్కిల్ సహాయ వైద్య ఆరోగ్య అధికారిణి డాక్టర్ స్వప్నా రెడ్డి, డాక్టర్ కాసిమ్, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ పావని మణిపాల్ రెడ్డి, డివిజన్-2 బిఆర్ఎస్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త అంజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ పెద్ది శ్రీనివాస్, బిజెఆర్ కాలనీ అధ్యక్షులు షేక్ అబ్దుల్ రహీమ్, భవానినగర్ కాలనీ అధ్యక్షుడు శ్రీరాములు, నాయకులు మురళి పంతులు, చిరంజీవి, కమలానగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు బేతల బాలరాజు, బొజ్జ రాఘవరెడ్డి, రమాదేవి, కుమారస్వామి, గడ్డం శ్రీనివాస్, శ్రీకాంత్, కమలాకర్, సీతారాంరెడ్డి, కృపనందం, బాబుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుటలో పత్రికలది కీలక పాత్ర



ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో పత్రికలది కీలక పాత్ర అని
తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణ అభివృద్ధి నీటిపారుదల శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గురువారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో మంత్రి ఎర్రబెల్లి చేతుల మీదుగా వార్తా ప్రభ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా రాస్తూ ప్రజల యొక్క మన్ననలు పొందుతూ ప్రజా సమస్యలను వెలికి తీసే దిశలో మునుముందుకు సాగుతున్న వార్తా ప్రభ తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించడం అభినందనీయమన్నారు. రానున్న రోజుల్లో దినదిన అభివృద్ధి చెందుతూ ప్రజా సమస్యలను వెలికితీస్తూ వార్తా ప్రభ తెలుగు దినపత్రిక మును ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మీడియా ప్రతినిధులు ఐజేయు జాతీయ కౌన్సిలర్ నెంబర్ దూలం శ్రీనివాస్ గౌడ్, వార్తా ప్రభ మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి పంతం సురేందర్, ఐ న్యూస్ రిపోర్టర్ దేవరకొండ కృష్ణ ప్రసాద్, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ చౌడవరపు రాము, భారత్ టుడే రిపోర్టర్ బోగోజు సురేష్, ఈనాడు రిపోర్టర్ అశోక్ రెడ్డి, ఎస్ సిక్స్ రిపోర్టర్ పల్లె ఏకాంతం, ఆంధ్రప్రభ రిపోర్టర్ ఇమ్మడి రాంబాబు, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ క్రీడలకు ప్రభుత్వం ప్రాధాన్యం ఎమ్మెల్యే కేపి వివేకానంద్....




**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ/జనవరి19)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలోని దుండిగల్ కమాన్ వద్ద బజ్రంగ్ బలి ఆధ్వర్యంలో నిర్వహించిన కబడ్డీ టౌర్నమెంట్ లో గురువారం ఎమ్మెల్యే కేపి వివేకానంద్ ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు,నగదు బహుమానాలను అందజేశారు.దాదాపు 39 ప్రాంతాల నుండి ఈ పోటీల్లో పాల్గొనగా మొదటి స్థానంలో నిలిచిన మహేందర్ నాయక్ జట్టుకు రూ.25 వేలు, రెండవ స్థానంలో నిలిచిన పాపన్నపేట్ జట్టుకు రూ.10 వేలు, మూడవ స్థానంలో నిలిచిన మోకిలి తండా జట్టుకు రూ.5 వేల నగదు బహుమానం, ట్రోఫీలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ క్రీడలకు ప్రాధాన్యం ఇస్తోందని అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో క్రీడా ప్రాంగణాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు.రాబోయే రోజుల్లో ఇటువంటి టౌర్నమెంట్ లు నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జక్కుల కృష్ణా యాదవ్, గోపాల్ రెడ్డి, ఆనంద్, నాయకులు జక్కుల శ్రీనివాస్ యాదవ్, భీమ్ సింగ్ నాయక్, జగన్ నాయక్, విష్ణు యాదవ్, మహేందర్ నాయక్, పాక్స్ వైస్ చైర్మన్ నల్తూరి కృష్ణ, ఆర్గనైజర్లు వాసు, చందు, ప్రవీణ్, కోచ్ వినాయ్ తదితరులు పాల్గొన్నారు.

## కన్న కొడుకును హత్య చేసిన కేసులో నిందితుడికి జీవిత ఖైదు వేసిన నాంపల్లి తొమ్మిదవ సెషన్ జడ్జి...




**(నాంపల్లి క్రిమినల్ కోర్టు/శుభ తెలంగాణ/జనవరి19)**పిపి.యాదగిరి వివరాల ప్రకారం 2021సంవత్సరం లో లంగర్ హౌస్ పోలీస్ స్టేషన్ పరిధిలో బార్యమీద ఉన్న అనుమానంతో కొడుకు తనకు పుట్టలేదనే కారణంతో కన్న కొడుకును దారుణంగా హత్యచేసిన ఖాసి మహమ్మద్ హాసీబ్ అనే నిందితుడు పాల్పడిన హత్య నేరంపై నమోదైన క్రైమ్ 197 /2021 ఎస్ సీ 96/2022 కేసులో విచారణ పూర్తి చేసి నేరం రుజువైందని తొమ్మిదవ సెషన్ జడ్జి జయకుమార్ 302మరి ఐపీసీ కింద జీవిత ఖైదు శిక్ష వేసి మరియు ఐదు వందల జరిణామా వేశారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా ముకుంద్ రెడ్డి వాదించారు.

# ఐడిపిఎల్ జంక్షన్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే...

**ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్ పోలీసు అధికారుల అభ్యంతరాల మేరకు ఇబ్బందులు లేకుండా పనులు పూర్తి చేయాలని ఆదేశం...**



**(కుత్బుల్లాపూర్/శుభ తెలంగాణ/జనవరి19)**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని ఐడిపిఎల్ వద్ద చేపడుతున్న జంక్షన్ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే కేపి వివేకానంద్ స్థానిక కార్పొరేటర్ బి.విజయ్ శేఖర్ గౌడ్ , అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ మేరకు ఆయా పనుల్లో నెలకొన్న ట్రాఫిక్ అండ్ లా అండ్ ఆర్డర్ అధికారుల అభ్యంతరాలను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.దీంతో ఇబ్బందులు లేకుండా రీడిజైన్ రూపొందించి అందుకు అవసరమైన వ్యయ ప్రణాళికలు సిద్ధం చేసి పనులు వేగంగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ కార్యక్రమంలో బాలనగర్ లా అండ్ ఆర్డర్ ఏసిపి గంగారాం, ట్రాఫిక్ ఏసిపి చంద్రశేఖర్ రెడ్డి, ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ చెన్నారెడ్డి, ఈఈ గోవర్ధన్ గౌడ్, డిఈఈ రూపాదేవి, సిఐలు భాస్కర్, నరహరి, చంద్రశేఖర్, కన్సల్టెంట్ పూజిత, ఏఈ సంపత్, స్థానిక డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఏర్వ శంకరయ్య, నాయకులు పాల్గొన్నారు.

## నామామాత్రపు సర్పంచ్, ఉపసర్పంచ్ ల ఏకగ్రీవ ఎన్నిక.

మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం గాజుల గట్టు గ్రామం లో నామ మాత్రపు సర్పంచ్ ఉప సర్పంచ్ చెక్ పవర్ ఎన్నిక నిర్వహించడం జరిగింది. సంగిపు అరుణ నామమాత్రపు సర్పంచ్,జనగం కోమల ఉపసర్పంచ్ గార్లను వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నూనావత్ రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కత్తి స్వామి రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా సీనియర్ నాయకులు కనకటి ఉప్పలయ్య మండల నాయకులు ఎండి రసూల్ శివరాత్రి సంపత్ తండయాకాంబరం పడమటి తండా సర్పంచబాలు నాయక్ మండల నాయకులు కామ గాని చంద్రమౌళి గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలికట్ట వెంకన్న మండల నాయకులు ధరం సోత్ బాలు నాయక్ సర్పంచ్ పడిగే వసంత వార్డు సభ్యులు గుర్రం సుదర్శన్ భానోత్ విజయ బాల్య నాయక్ ధరంషత్ శాంతమ్మ పూనమ్ వీరయ్య ధరం సోత్ సంజయ్ నాయక్ కామ గాని సుభాష్ చాగంటి వెంకన్న గోపగాని మహేందర్ గ్రామ నాయకులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఘణంగా నాగారం మండల బి.ఆర్.ఎస్. పార్టీ యూత్ అధ్యక్షులు కిరణ్ బర్త్డే వేడుకలు



బి.ఆర్.ఎస్. పార్టీ నాగారం మండల యూత్ అధ్యక్షులు ఈదుల కిరణ్ బర్త్డే వేడుకలు వర్ధమాను కోటలో బి.ఆర్.ఎస్. పార్టీ సూర్యాపేట జిల్లా యూత్ నాయకులు ప్రవీణ్ కందుకూరి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ఆయన ఈదుల కిరణ్ కుమార్ ను ఉద్దేశించి మాట్లాడుతూ తుంగతుర్తి శాసనసభ్యులు, పొలిటికల్ యూత్ ఐకాన్, గౌరవ డాక్టర్ గాదరి కిషోరన్న గారి నాయకత్వంలో యువత రాజకీయంగా ముందడుగు వేసే క్రమంలో నాగారం మండల యువ నాయకుడిగా ప్రజాసేవలో, రాజకీయ రంగంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని మరెన్నో ఉన్నత పదవులు పొందాలని కిశోరన్న అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు సేవ చేయాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. పార్టీ యూత్ నాయకులు బుషిపాక ఉదయ్ కుమార్, పల్లీలు రంజిత్, సంఘపాక రవి, ఎర్ర గణేష్, చిరంజీవి, చింటూ, మల్లేష్, అష్రఫ్, నాగరాజు, అంజి, వినయ్, నవీన్, మధు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపన

- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి





అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలోని పిగిలిపూర్,జాఫర్ గూడ,గుంతపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే నిధులు 60 లక్షలతో ఒక్కొక్క గ్రామానికి 20 లక్షల చొప్పున రూపాయల నిధులతో నిర్ణయించి నూతన గ్రామపంచాయతీ భవనాలకు శంకుస్థాపనకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి, ఎంపీపీ బుర్ర రేఖ మహేందర్ గౌడ్, జెడ్పిటిసి బింగి దేవదాసు గౌడ్, శంకుస్థాపన చేశారు. మజీద్ పూర్ గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంగన్వాడి భవనం ఎమ్మెల్యే నిధులు 12 లక్షల వ్యయం, గ్రామపంచాయతీ సొంత నిధులు 2 లక్షలుతో నిర్మించిన భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని తెలంగాణ ప్రభుత్వం గ్రామాలకు నిధులు కేటాయించి గ్రామపంచాయతీ భవనాలను నిర్మించి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల ఎంపీటీసీలు, కో ఆప్షన్ నెంబర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు మెంబర్లు, సీనియర్ నాయకులు, గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన రజాక్



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మక చేపట్టిన రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని మద్దిరాల ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని జిల్లా రైతు బంధు సమితి కోఆర్డినేటర్ ఎస్ ఎ రజాక్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభించి ప్రసంగించారు. దారిద్రరేఖ దిగువనున్న నిరుపేదలకు దూర ప్రాంతాలకు వెళ్లి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోలేని స్థితిలో ఉన్నారు అనే ఉద్దేశంతో అందరికీ అందుబాటులో వైద్యం ఉండాలనే ఉద్దేశంతో కోట్లాది రూపాయల వ్యయంతో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని అన్నారు. ఈ కార్యక్రమానికి మద్దిరాల సర్పంచ్ ఇంతియాజ్ , వైస్ ఎంపీపీ శ్రీరామ్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, తహసిల్దార్ అమిన్ సింగ్,ఎంపీ ఓ రాజేష్,డాక్టర్ పరమెనాయక్, కంటి వెలుగు స్పెషలాఫీసర్ ధర్మయ్య, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, హెల్త్ సూపర్వైజర్, ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభ సక్సెస్.....

- మంత్రి దయాకర్ రావు.......

రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరాశాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ చీఫ్ విప్, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు అరూరి రమేశ్, నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపనేని నరేందర్, నగర మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్ రాజ్ యాదవ్, రైతు బంధు సమితి హన్మకొండ జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితా యాదవ్, జిసిసి మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్ లతో కలిసి తన క్యాంపు కార్యాలయం, హన్మకొండ ఆర్ అండ్ బి అతిథి గృహంలో మీడియాతో మాట్లాడారు.

- ఖమ్మం సభ సక్సెస్‌కు కారకులైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపిన మంత్రి, ఆ సభ అట్టర్ ఫ్లాప్ అన్న బిజెపి, కాంగ్రెస్ లపై ఫైర్ అయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, పిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డిలపై తీవ్రంగా మండి పడ్డారు. దమ్ముంటే అభివృద్ధిపై చర్చకు రావాలని డిమాండ్ చేశారు.
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కామెంట్స్
- నిన్న ఖమ్మంలో జరిగిన %దీ=ా% ఆవిర్భావ సభను విజయవంతం చేసిన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, నాయకులకు, కార్యకర్తలకి ప్రతి ఒక్కరికీ పేరు పేరున కృతనతలు! ధన్యవాదాలు!! తెలంగాణ వ్యాప్తంగా తరలి వచ్చిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు!
- నేను చూసిన అనేక సభల్లో చాలా అద్భుతమైన సభ ఖమ్మం సభ
- సభ కనీవినీ ఎరుగని రీతిలో సక్సెస్ అయింది
- జాతీయ నాయకుల రాకతో %దీ=ా% కు దేశ వ్యాప్తంగా మద్దతు లభిస్తున్నది
- నిన్నటి సభను దేశ ప్రజలు ఆసక్తిగా చూశారు
- కేసిఆర్ దేశానికి అవసరమని దేశ ప్రజలంతా భావిస్తున్నారు
- దేశంలో రైతుకు న్యాయం చేసే ఏకైక నాయకుడు కేసిఆర్ అని దేశ ప్రజలు నమ్ముతున్నారు.
- లక్ష్యానికి మించి ఖమ్మం సభకు ప్రజలు తరలి వచ్చారు. గంటల తరబడి వేచి ఉన్నారు. కెసిఆర్ ప్రసంగాన్ని చాలా జాగ్రత్తగా విన్నారు.
- మోడీ సవతి తల్లి ప్రేమ చూపిస్తుంటే, సీఎం కెసిఆర్ కన్న తల్లి, తండ్రిలా వ్యవహరిస్తున్నారు
- నిన్నటి సభను చూసి ప్రతిపక్షాలు భయపడుతున్నాయి. వాటి వెన్నులో వణుకు పుడుతుంది
- దేశంలో కాంగ్రెస్ కనిపించకుండా పోయింది.
- ప్రజలు ఈ సారి బీజేపీ భరతం పట్టడం ఖాయం
- దేశాన్ని అందరికీ ఆమోద యోగ్యంగా పాలించే సత్తా, దమ్ము ఒక్క సీఎం కెసిఆర్ గారికే ఉంది.
- దమ్ముంటే, అభివృద్ధి మీద కాంగ్రెస్, బిజెపిలు చర్చకు సిద్ధమా?!
- మీరు దేశంలో, మీ పార్టీ పాలిత రాష్ట్రాల్లో చేసిన, మేము తెలంగాణలో చేసిన అభివృద్ధి మీద చర్చ చేద్దామా?
- మిషన్ భగీరథ మీద చర్చకు వస్తారా? గ్రామాల అభివృద్ధి మీద వస్తారా? మీ ఇష్టం
- మేము దేశమంతా ఉచిత కరెంట్ ఇస్తామంటే, నీకు ఎందుకు కళ్ళ మంట?
- దేశంలోని దలితులకు దళిత బంధు ఇస్తామంటే మీకేమి కడుపు మంట?
- విభజన హామీలు ఏమయ్యాయి?
- మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?
- రాష్ట్రానికి ఇచ్చిన నిధులు ఎన్ని?
- మీరు ఎగ్గొట్టిన మా వాటా ఎంత?
- దేశమంతా సీఎం కెసిఆర్ ని ఆదర్శంగా తీసుకుంటుంటే మీకెందుకు కడుపు మంట?
- కంటి వెలుగు ని ఆదర్శంగా తీసుకుంటామని ఖమ్మం సభలోనే పలువురు సీఎం లు ప్రకటించారు.
- కేంద్రమే రైతు బంధు, మిషన్ భగీరథ వంటి తెలంగాణ పథకాలను కాపీ కొట్టి అమలు చేస్తున్నది
- ఇంతకాలం బండి సంజయ్! నీకు తల మీద వెంట్రుకలే లేవు అనుకున్నాం...
- కానీ, నీకు తల లోపల మెదడు కూడా లేనట్లుంది
- కళ్ళకు పొరలు కమ్మినట్లున్నాయి
- తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన, విజయవంతంగా నడుస్తున్న కంటి వెలుగులో పరీక్షలు చేయించుకో!
- ఉచితంగా అద్దాలు ఇస్తున్నాం. తీసుకో
- నీ కళ్ళు, బుర్ర కాస్త పని చేస్తుందేమో చూడు
- నిన్న క్రికెట్ మ్యాచ్ ను తప్ప, ఖమ్మం మీటింగ్ ని ఎవరూ పట్టించుకోలేదు అంటావా?!
- ఆటకు, మాట కు తేడా తెలవని రాజకీయ బచ్చావి. అంత మంది జనం వచ్చింది కనిపించలేదా?
- వచ్చిన ప్రజలు మనస్ఫూర్తిగా పాల్గొనలేదట.
- వాళ్ళంతా నీకు చెప్పి వచ్చారా? మేమేమీ బీజేపీ వాళ్ళం కాదు బెదిరించాడని కి









- కర్ణాటక మాజీ సీఎం రాలేదు, బీహార్ తాజా సీఎం రాలేదు.. ఎవరు వస్తె నీ కేంటి రాక పోతే నీ కెందుకు? అంత ఉంటే వాళ్ళనే అడుగు చెబుతారు
- కర్ణాటక మాజీ సీఎం కుమార స్వామి పాదయాత్రలో ఉన్నారు. బీహార్ సీఎం బిజీగా ఉన్నారు
- వాళ్ళేమైనా నీ లెక్క పనికి మాలినోళ్ళా..? ఖాళీగా ఉండటానికి...
- చిల్లర మాటలతో జాతీయ నేతలను అవమానించడం మంచి సంస్కారం కాదు
- కెసిఆర్ సంగతి పక్కన పెట్టు... నీది నోరా? హైదరాబద్ పెద్ద మోరా?! ముందు చెప్పు
- ఏనాడు అయినా, ఒక్క మాట అయినా, మంచి మాట నీ నోట వస్తాదా?!
- రాష్ట్రంలో కరెంటు ఎప్పుడు వస్తదో, ఎప్పుడు పోతదో తెలియదట...
- తొండి సంజయ్ కు 24 గంటల కరెంటు గురించి సందేహాలు ఉంటే ఎక్కడైనా కరెంటు తీగను పట్టుకో... నీకు తెలుస్తది.
- కెసిఆర్ సంగతి పక్కన పెట్టు. ముందు నువ్వు ఎంది?
- నీ భాష ను వినడమే ఓ పెద్ద గోస. నీకసలు మాట్లాడటం వచ్చా?
- BRS సంగతి నీ కెందుకు? నీ BJP సంగతి ముందు చూసుకో?!
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ..
- కెసిఆర్ సార్ చెప్పినట్లు...
- వంద శాతం బీజేపీ మేక్ ఇన్ ఇండియా పెద్ద జోక్ ఇన్ ఇండియా నే
- ప్రధాని ని ఆకాశానికి ఎత్తుతున్న కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా తెలంగాణకు ఏమి తెచ్చాడు?
- కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ తీసుకురాలేని వారా...రాష్ట్రాన్ని సాధించి అభివృద్ధి చేస్తున్న కేసిఆర్ గారిని తిట్టేది
- జల వివాదాలు పరిష్కరించకుండా నాన్చింది మీరు
- ప్రజలు గమనిస్తున్నారు అనే విషయం గుర్తుంచుకోవాలి
- రాష్ట్రంలో గ్రామ పంచాయతీలు అభివృద్ధి చెందాయి అని కిషన్ రెడ్డి ఒప్పుకున్నారు. థాంక్స్
- కాకపోతే, కేంద్ర నిధులతో మాత్రం కాదు. రాష్ట్ర హక్కుగా వస్తున్న ఫైనాన్స్ కమిషన్ నిధులకు సమానంగా రాష్ట్రం నిధులు ఇచ్చి చేసిన అభివృద్ధి అది
- సీఎం కెసిఆర్ విజన్ వల్లే అది సాధ్యం అయింది
- మీ వల్లే అయితే దేశంలో అన్ని గ్రామాలు తెలంగాణ లాగే ఎందుకు అభివృద్ధి చెందలేదు? కిషన్ రెడ్డి చెప్పాలి
- యుద్ధం అబద్ధాలు చెప్పి చైనా కు అప్పగించిన భూమి గురించి చెప్పాలి?
- దేశంలో ఇంకా రైతులపై కాల్పులు, ఆకలి కేకలు, ప్రభుత్వ ఆస్తులు ప్రైవేట్ పరం చేయడం పై మాట్లాడాలి
- దేశంలో ఏటా ఇస్తామన్న 2 కోట్ల ఉద్యోగాలు ఏమయ్యాయి?
- నల్ల డబ్బు వచ్చి, ప్రజల ఖాతాల్లో 15 లక్షల చొప్పున పడ్డదా? చెప్పాలి
- మిస్టర్ రేవంత్ రెడ్డి
- కాంగ్రెస్ ను ఓడించడానికి వేరే వాళ్ళు, సుపారీ లు అవసరం లేదు.. వాళ్ళ నేతలే వాళ్లకు చాలు
- దయ్యాలు వేదాలు వల్లించినట్లు నీతులు మాట్లాడుతున్నావు
- కయ్యానికి కాలు దువ్వుతున్నావు
- ముందు నీవు నీ పార్టీ ని కాపాడుకో...
- ఇక దేశంలో కాంగ్రెస్ కి కాలం చెల్లింది.
- బీజేపీ దేశానికి భారంగా మారింది.
- కాంగ్రెస్, బీజేపీ లు సిగ్గు లేకుండా మాట్లాడుతున్నాయి.
- ఈ ఆటలు చెల్లవు గాక చెల్లవు అని ఖమ్మం సభ సందేశం ఇచ్చింది
- తెలంగాణ లో ఉచిత విద్యుత్ ను ఇస్తున్నట్టే దేశ వ్యాప్తంగా ఇస్తాం
- విద్యుత్ రంగాన్ని కూడా ఆదానీ కి కట్టబెట్టే కుట్ర జరుగుతోంది దీన్ని కూడా ఉద్యోగులతో కలిసి ప్రతిఘటిస్తాం
- రైతుల ఆందోళనలకు బీ ఆర్ ఎస్ మద్దతు ఇస్తుంది
- మేకిన్ ఇండియా అని ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మింది ఎవరో... అందరికీ తెలుసు
- దేశ సంపదను ఇద్దరు గుజారాతి లు మరో గుజారాతీ కి అప్పగించే ప్రయత్నాలు జరుగుతున్నాయి
- సభ ఫ్లాప్ అయిందని అంటున్న బండి సంజయ్ కంటి వెలుగు పథకం లో కళ్ళ పరీక్ష చేసుకుంటే మంచిది.. లేదంటే మేమే ఓ టీం ను పంపిస్తాం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కామెంట్స్.....
- కాంగ్రెస్ బీజేపీ వాళ్లు కళ్ళున్న కబోదులు
- BRS ఖమ్మం సభ సక్సెస్ మీకు కనిపించలేదు
- మా కంటి వెలుగు లో చెక్ చేయించుకోండి
- మరికొద్ది రోజుల్లో బీజేపీ కనుమరుగు అవుతుంది
- దేశం కెసిఆర్ గురించి చర్చిస్తున్నారు
- దళితులను ధనవంతుల ను చేయడానికి దళిత బంధు
- ఎమ్మెల్యే అరూరి రమేశ్ కామెంట్స్..
- కనీవినీ ఎరగని రీతిలో ఖమ్మం సభ సక్సెస్ అయింది
- జన సందోహం చూసి బీజేపీ వెన్నులో వణుకు మొదలైంది
- సభకు వచ్చిన ప్రజలు మీకు కనిపించలేదా? మీరు కబోదులా?
- దేశంలో ఏ రాష్ట్రంలో జరగని అభివృద్ధి తెలంగాణలో సీఎం కెసిఆర్ నేతృత్వంలో అమలు అవుతున్నాయి
- దేశంలో ఫ్రీ కరెంటు, దళిత బంధు, రైతు అనుకూల నిర్ణయాలతో బీజేపీ భయ పడుతుంది
- బీజేపీ ప్రవైట్ పరం చేసిన అన్ని సంస్థలను తిరిగి ప్రభుత్వ పరం చేస్తుమన్నారు.

## కొంపల్లి మున్సిపాలిటీలో కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్.



- పాల్గొన్న మున్సిపల్ కమిషనర్ శ్రీహరి.స్థానిక కౌన్సిలర్లు.
- పేద ప్రజలకు వరంగా కంటివెలుగు పథకం.
- ఉచితంగా మందులు మరియు కళ్లద్దాలు పంపిణీ.

తెలంగాణ రాష్ట్ర పభుత్వం పతిష్టాత్మకముగా చేబడుతున్న “కంటి వెలుగు” పథకం 2వ విడత కార్యక్రమాన్ని మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజిక వర్గంలోని కొంపల్లి మున్సిపాలిటీలో మున్సిపాలిటీ చెర్మన్ సన్న శ్రీశైలం యాదవ్ .వైస్ చెర్మన్ గాంగ్య నాయక్.మున్సిపాలిటీ కమిషనర్ శ్రీహరి మరియు మున్సిపాలిటీ సిబ్బంది కలిసి మహిళా భవనం లోని ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.డాబీ పరివార్ నందిని నేతృత్వంలో



నిర్వహించిన శిబిరాన్ని నాయకులూ పరిశీలించారు.మొత్తం ఏర్పాటు చేసిన 8 కౌంటర్లలో అధికారులు పరిశీలించి వాటిపై వైద్యులతో వివరణ తీసుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఎంతో మంది పేద ప్రజలకు ఎన్నో పథకాలు అమలుకావడంతో ప్రజలు సంతోషంగా ఉన్నారని.కులమత బేధాలు లేకుండా ప్రతి ఇంట్లో ఏదో ఒక్క రూపంలో పథకాలు అందుతున్నాయని కొనియాడారు.ఈ కంటివెలుగు పథకం కూడా కుల మతాలకు అతీతంగా ముఖ్యమంత్రి వర్యులు కేసీర్ 2 వ విడత కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారని వారన్నారు.ముఖ్యంగా మంత్రి హరీష్ రావుకి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తేది:19.01.2023 గురువారం రోజున ఉదయం 10.00 గంటలకు 1వ వార్డు




లో మహిళా భవనము యందు గౌరవ చైర్ పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ గరిచే (పారంబించబడినది. ఈ సందర్భముగా చైర్ పర్సన్ శ్రీ సన్న శ్రీశైలం యాదవ్ గారు మాట్లాడుతూ నివారించగలిగే అంధత్వముతో బాధపడుతూ రంగుల (పపంచాన్ని ఆస్వాదించలేని (పజల కోసం “కంటి వెలుగు” కార్యక్రమం రూపొందించినదని, (పతి వార్డులో వైద్యనిపుణులచే కంటి పరీక్షలు చేపట్టి, అవసరమైన వారికి ఉచితంగా మందులు, కంటి అద్దాలను అందించడం జరుగుతుంది. కాబట్టి కొంపల్లి (పజాలు ఇట్టి సదవకాశమును సద్వినియోగం చేసుకోవాలని కోరినారు. ఇట్టి కార్యక్రమము యందు వైస్ చైర్ పర్సన్ శ్రీ రత్లావత్ గంగయ్య నాయక్ గారు, కమిషనర్ శ్రీ కె.శ్రీహరి మేనేజర్ శ్రీ శ్రీనివాస్ గౌడ్, పలువురు కౌన్సిల్లర్లు కొ-ఆప్షన్ సభ్యులు, మెప్మా కోర్డినేటర్ పద్మావతి , హెల్త్ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది మరియు మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com